క్లుప్తంగా

చదరంగం క్రీడాకారుడికి సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మండలకేంద్రానికి చెందిన తాటిపల్లి విశాల్ ప్రతిభ కనబరిచి సీఎం కప్ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక య్యాడు. కాగా ఎమ్మెల్యే చింతకుంట విజయర మణారావు శుక్రవారం శివపల్లిలోని తన నివాసంలో విశాల్‌ను సన్మానించారు. సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్‌గౌడ్, ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొట్టె రాఘవేంద్ర, చదరంగం క్రీడాకారుడు కొట్టె రిషిరాజ్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు తాటి పల్లి సతీశ్‌బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర జూడో పోటీలకు సిద్ధేశ్వర్ ఎంపిక



అభినందిస్తున్న డీవైఎస్‌వో సురేశ్

సుల్తానాబాద్: సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సుల్తానాబాద్‌కు చెందిన గెల్లు సిద్ధే శ్వర్ ఎంపికైనట్లు డీవైఎస్‌వో సురేశ్ ప్రకటిం చారు. సిద్ధేశ్వర్‌ను శుక్రవారం ఆయన అభినం దించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో పెద్దపల్లి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సురేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ ముత్యాల రవీందర్, పెద్దపల్లి వ్యాయామ ఉపాధ్యాయ కార్యదర్శి దాసరి రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు బిట్రా శ్రీనివాస్, అంతటి శంకరయ్య, గుణపతి, కిషోర్, యూనిస్ పాషా, బాలసాని రాజ్‌కుమార్, బైరగోని రవీందర్, దాసరి ప్రసాద్, రాష్ట్ర ఒలింపిక్ కార్యవర్గ సభ్యులు సిలివేరి మహేందర్, సంపత్ కుమార్, ఇం డియా కోచ్ గెల్లు మధుకర్‌యాదవ్, అథ్లెటిక్ కోచ్ పవన్, అజ్జు, ఇక్బాల్ అభినందించారు.

కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్‌గౌడ్



ఓదెల: కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడిగా మండలం లోని మడక గ్రామానికి చెందిన మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ శుక్రవారం తెలిపారు. కేటీఆర్ సేనను జిల్లాలో బలోపేతం చేస్తానని శ్రీకాంత్ పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వాసవీక్లబ్ నూతన కమిటీ ఖరారు



నియామక పత్రం అందిస్తున్న వైస్ ప్రెసిడెంట్

ధర్మారం: వాసవిక్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడి గా మల్యాల శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గాన్ని శుక్రవారం ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసి డెంట్ సిరిపురం సత్యనారాయణ ఖరారు చేశారు. ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారి గుంత సతీశ్‌తో పాటు కార్యవర్గా న్ని నియమించినట్లు మాజీ అధ్యక్షుడు వంశీ ప్రకటించారు. జిల్లా జాయింట్ సెక్రటరీ ఎల గందుల అశోక్, జిల్లా కోఆర్డినేటర్ బీరెల్లి రామ్మోహన్, కొల్లూరి కిషోర్ పాల్గొన్నారు.

టీబీపై అవగాహన



పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన నిక్షయ్ శిబిర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేలా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో శుక్రవారం ప్రోగ్రాం అధికారి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. గ్రామంలో దీర్ఘకాల వ్యాధులతో బాధప డుతున్న వారిని గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు ని ర్వహించారు. డీపీఎం ప్రభాకర్, శ్రీహర్ష, సాం బయ్య, తిరుపతమ్మ, సరోజ పాల్గొన్నారు.

క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ గ్రౌం డ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర ఖోఖో శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు కొట్టె తిరుపతి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి పౌష్టికాహారం పంపిణీ చేశారు.



మంథని: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రమ, కాంగ్రెస్ నాయకులు



పెద్దపల్లిరూరల్: మున్సిపల్ ఆఫీసులో నివాళి అర్పిస్తున్న కమిషనర్, సిబ్బంది



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు



రామగిరి: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముత్తారం: నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆర్థికవేత్తకు అశ్రునివాళి

పెద్దపల్లిరూరల్/మంథని/ముత్తారం/ఎలిగేడు/ రామగిరి/కాల్వశ్రీరాంపూర్/సుల్తానాబాద్/ గోదావరిఖనిటౌన్: ఆర్థికవేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై జిల్లావ్యాప్తంగా సం తాపం వ్యక్తం చేశారు. శుక్రవారం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పెద్దప ల్లిలో 18 రోజులుగా చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యో గుల నిరసన దీక్ష శిబిరం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పలువురు వాకర్స్, సుల్తా నాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. టీపీటీఎఫ్, టీఎల్ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.



సుల్తానాబాద్‌లో శ్రద్ధాంజలి ఘటిస్తున్న వాకర్స్, వ్యాపారులు

విస్తరణ పేరుతో మా పొట్ట కొట్టొద్దు

- ఈతవనాల తొలగింపు నిలిపివేయాలి
- రాణాపూర్ గ్రామ గౌడకులస్తుల డిమాండ్

పాలకుర్తి: 'మా తాత, ముత్తాతల కాలం నుంచి స్థానికంగా కల్లుగీత కార్మికులుగా ఉపాధి పొందు తున్నాం. ఎన్టీపీసీ సంస్థ ప్లాంటు విస్తరణ పేరుతో మా పొట్టలు కొట్టే ప్రయత్నం చేస్తోందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలి' అని ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన రాణాపూర్ గ్రామ గౌడకులస్తులు కోరారు. ఎన్టీపీసీ సంస్థ నూతనంగా సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం రాణాపూర్ గ్రామ శివారు పరిధిలో భూముల్లో ఉన్న చెట్లు తొలగించే ప్రక్రియ నిర్వహిస్తోంది. దీంతో వేలసంఖ్యలో ఈత, తాటి చెట్లు ధ్వంసం అవుతు న్నాయి. స్థానికంగా గౌడకులస్తులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమగోడును వెల్లబోసు కున్నారు. కన్నాల, రాణాపూర్, ఎల్కలపల్లి, లక్ష్మీ పురం తదితర గ్రామాలకు చెందిన వందలాది గౌడ కుటుంబాలు కల్లు గీతకార్మికులుగా పనిచేస్తూ ఉపా ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఎన్టీపీ సీ సంస్థ ప్లాంటు విస్తరణ పేరిట చెట్లను తొలగిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తోందన్నారు. ఈ విష యమై మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు కలెక్టర్‌కు విన్నవించినా ఎలాంటి స్పందనలేదన్నారు. స్థానిక ఎక్సైజ్ అధికారులు అసలు తమకు స్థానికంగా కల్లు గీసే అర్హత లేదని, ఈప్రాంతం తమ గ్రామ పరిధిలోకి రాదంటున్నారని వాపోయారు. మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి ఎన్టీపీ సీ సంస్థలో తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజాస్వామిక ఉద్యమాల నాయకులు ఎరుకల రాజన్న, సర్వాయి పాపన్న రాష్ట్ర కమిటీ సభ్యులు పడాల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్, ఏగోలపు రాజయ్య, నాగుల పెద్దనారాయణ, నాగుల రఘు రాములు, బొంగోని మల్లయ్య, మేడగోని రాజయ్య, బాలసాని కుమార్, ఈరగోని శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



గౌడ కులస్తులతో కలిసి మాట్లాడుతున్న సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మల్లయ్య

గౌడ కార్మికులకు న్యాయం చేయాలి

కల్లుగీత కార్మికుల జీవన విధానాన్ని ధ్వంసం చేసేలా వ్యవహరిస్తున్న ఎన్టీపీసీ సంస్థ విధానం రాజ్యాంగ విరుద్ధమని రైతుసమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లయ్య ఆరోపించారు. గౌడకులస్తులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విష యంలో మంత్రి, ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.

కార్మిక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తాం



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: పోరాటాలు, ఉద్యమాల ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. జీడీకే-1, 3గనిపై శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగ రేణి చరిత్రలో పోరాటం చేయకుండా ఏ హక్కు రాలేదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేయడమే సీఐటీయూ లక్ష్యమ న్నారు. పోరాటంలో కార్మికులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని గని మేనేజర్‌కు అం దజేశారు. నాయకులు మేదరి సారయ్య, ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఎ.శంకరయ్య, దాసరి సురేశ్, ఈదుల సాగర్, పెద్దపల్లి శశికిరణ్, శ్రావ ణ్‌కుమార్, నీలి రాజయ్య పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

గోదావరిఖని: పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అం బేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర సన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, మెండె శ్రీనివాస్, ఎన్.బిక్ష పతి, ఎం.రామాచారి, జి.జ్యోతి, సీపెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

అయ్యప్ప ఆలయం సందర్శన



నంబూద్రి స్వామితో అయ్యప్పస్వాములు

జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లోని అయ్యప్ప ఆల యాన్ని శబరిమలై మాలిక పురోత్తమ మేల్‌శాంతి బ్రహ్మశ్రీ తిరుమేణి మురళి నంబూద్రి స్వామి సంద ర్శించారు. పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వా మి ఆలయంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి ఆధ్వర్యం లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేగోలపు ప్రభాకర్ గురు స్వామి, పి.సంపత్ రావు ఆయనను సన్మానించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సభ్యుడు చల్లా రవీందర్‌రెడ్డి, తుమ్మ సురేశ్ గురుస్వామి, భద్రయ్య గురుస్వామి, క్రాంతి, భరత్, ఆలయ ప్రధాన అర్చకులు రాంపల్లి వామన శర్మ పాల్గొన్నారు.

కేరళ మేల్‌శాంతి నంబూద్రికి స్వాగతం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మండల పూజ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మహా పడిపూజ నిర్వహించేం దుకు శుక్రవారం శబరిమలై మాలికాపురం మేల్ శాంతి తిరుమేణి మురళి నంబూద్రి మెయిల్ శాం తికి అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వ ర్యంలో స్వాగతం పలికారు. ఆలయ గురుస్వామి హనుమ భద్రయ్య గురుస్వామి, రవీందర్‌రెడ్డి, బాదె శ్రీనివాస గురుస్వామి పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఐవోసీ ఇందిరమ్మకాలనీలో నివాసముండే కాంగ్రెస్ నాయకుడు సంపత్ చౌదరి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలయ్యాడు. శుక్ర వారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠా కూర్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.

సంక్షిప్త వార్తలు

• రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని చిన్నకల్వల గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై శుక్రవారం బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయా లయ్యాయి. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివ రాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఒంగోలుకు చెందిన మణికంఠరెడ్డి సుల్తానాబాద్‌లోని సర్వగ్రామ్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం బైక్‌పై పెద్దపల్లి నుంచి సుల్తానాబాద్ వస్తుండగా చిన్నకల్వల సమీపంలో లారీ ఢీకొనడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. స్థానికులు, పోలీసులు 108లో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• భర్త వద్దంటున్నాడని ఆందోళన

ఎలిగేడు: తన భర్త తనతో కాపురం చేయనంటున్నా డని, ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఓ మహిళ శుక్రవారం ఆందోళనకు దిగింది. బాధి తురాలు సౌజన్య కథనం ప్రకారం.. ఎలిగేడుకు చెం దిన గుర్రం విష్ణుప్రసాద్ ఉరఫ్ దేవేందర్‌తో బసం త్‌నగర్ సమీప కన్నాల గ్రామానికి చెందిన నాగుల సౌజన్యకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. విష్ణుప్ర సాద్‌కు అప్పటికే పెళ్లి అయ్యింది. మొదటి భార్య కేసు కోర్టులో నడుస్తోంది. ఈ విషయం వివాహ మైన తర్వాత సౌజన్యకు తెలిసింది. విష్ణుప్రసాద్.. తనకు రూ.5లక్షల కట్నం తేవాలని, లేకుంటే చం పుతానని తరచూ కొడుతున్నాడు. ఆ బాధ భరించ లేక నాలుగు నెలల క్రితం తన తల్లిగారింటికి వెళ్లిం ది. అయితే తనకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో శుక్రవారం తన తల్లితోపాటు పలువురితో కలిసి ఎలిగేడుకు వచ్చింది. భర్త ఇంటి ఎదుట బైఠాయిం చింది. తనకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించేదిలేదని సౌజన్య తెలిపింది. జూలపల్లి పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వగా, ఆందోళన విరమిం చినట్లు బాధితురాలు తెలిపింది.

• వాహనం ఢీకొని ఐదు ఆవులు మృత్యువాత

మంథని: మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపం లో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొని ఐదు ఆవులు మృత్యువాతపడ్డాయి. పెద్దప ల్లి-మంథని ప్రధాన రహదారిపై ఆవులు మృతి చెం దిన తీరు కంటతడి పెట్టించింది. మంథనిలోని చెం దిన కిశోర్, విస్సయ్యకు చెందిన ఆవు, దూడలు మృ తి చెందిన వాటిలో ఉండగా.. మిగతా ఆవుల యజమానుల వివరాలు తెలియరాలేదు.

• ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన మల్యాల సత్యనారాయణ గౌడ్ అనే గీత కార్మికుడు శుక్ర వారం ఉదయం ఈత చెట్టుపై నుంచి కిందపడడం తో గాయాలయ్యాయి. ఈత కల్లు తీయడానికి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కిందపడిపోయాడు. గమనిం చిన గీత కార్మికులు అతడిని 108 వాహనంలో గోదావరిఖని ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సం ఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్యగౌడ్ కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

రామగిరి: మధ్యాహ్న భోజన రామగిరి మండల నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ పూసాల రమేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా బొల్లపల్లి రజిత, మండల ప్రధాన కార్యదర్శిగా జిల్లెల వరలక్ష్మి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొల్లపల్లి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షురాలుగా సిద్ద శైలజ, సహాయ కార్యద ర్శిగా ముత్తరవేణి సంజన, కోశాధికారిగా బెల్లం కొండ విజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

• విలీన సభ విజయవంతం చేయాలి

గోదావరిఖని: హైదరాబాద్‌లో ఈనెల 28న జరిగే న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, ఇసంపల్లి రాజేందర్ కోరారు. స్థానిక తిలక్‌నగర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం పోస్టర్ విడుదల చేశారు. సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మల్లేశ్, శేఖర్, ప్రసాద్, సంపత్, అవినాష్, ఒమాజీ, రాజేశ్, వెంకన్న పాల్గొన్నారు.

• సదస్సు విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: కొత్తగూడెంలో నిర్వహించ నున్న న్యూమోక్రసీ సదస్సు విజయవంతం చేయా లని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.విశ్వనాథ్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో నాయకులతో కలిసి 28న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వ ర్యంలో కొత్తగూడెంలో నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు.



జూలపల్లి: మండల కేంద్రంలో ఉపాధి హామీలో ఇళ్ల ఎదుట నాటిన హరిత మొక్కలను, పశు వుల నుంచి కాపాడేందుకు ముళ్ల కంప ఏర్పాటు చేశారు. అయితే బయటకు వచ్చినప్పుడు ముళ్లు గుచ్చుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. మొక్కల చుట్టూ ప్లాస్టిక్ జాలీలు ఏర్పాటు చేయాలని ఇంటి యజమానులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పెద్దపల్లిరూరల్: సమ్మెలో పంచాయతీ కార్మికులు



ధర్మారం: ధర్నా చేస్తున్న కార్మికులు



ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయం ఎదుట..



రామగిరి: నిరసన తెలుపుతున్న కార్మికులు



జూలపల్లి: ధర్నాలో పంచాయతీ కార్మికులు

పెద్దపల్లిరూరల్: పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం కార్మికులు చేపట్టిన టోకెన్ సమ్మెను ఆయన ప్రారం భించారు.

ధర్మారం: మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవీం దర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు శుక్ర వారం ధర్నా చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శి ఆకుల రాజయ్య, రవి, నాయకులు పాల్గొన్నారు.

రామగిరి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట సుమారు 150 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది నిరసన తెలిపారు.

జూలపల్లి: కార్మికులు చేపట్టిన సమ్మె మొదటి రోజు విజయవంతమైంది. స్థానిక ఎంపీడీవో కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం మం డల అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహిం చారు. పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్, యూనియన్ మండల అధ్యక్షుడు బూడిద రామస్వామి, పం చాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఎలిగేడు: ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయం ఎదుట, బస్టాండు ఆవరణలో సీఐటీయూ ఆధ్వ ర్యంలో నిరసన తెలిపారు.

ఘనంగా మహా పడిపూజ మహోత్సవం



యైటింక్లయిన్‌కాలనీ: మహా పడిపూజలో భక్తులు



ముత్తారం: పడిపూజలో అయ్యప్ప భక్తులు

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గురువారం రాత్రి మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ప్రధాన గురుస్వామి శ్రీఅద్దెంకి సారంగచారి ఆధ్వర్యంలో పదునెట్టాంబడి పడి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, కమిటీ సభ్యులు సురేశ్, స్టాలిన్‌గౌడ్, చక్రపాణి, రమేశ్, వీరారెడ్డి, లింగమూర్తి, ఈశ్వర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, రాయమల్లు, రాజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

ముత్తారం: మండలంలోని ఓడెడ్‌లో శుక్రవారం అయ్యాప్ప పడిపూజ అంగరంగ వైభవంగా జరిగిం ది. గ్రామానికి చెందిన శ్రీపతి జగన్‌గౌడ్ స్వామి అయ్యప్పా మెట్లపూజ కార్యక్రమం కరీంనగర్ ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ పడిపూజలో పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

గోదావరిఖని: సోషల్ మీడియా ద్వారా ఎంపీ గడ్డం వంశీకృష్ణపై అనుచిత వ్యాఖ్య లు చేసిన టీబీజీకే ఎస్ నాయకుడు గోగుల రవీందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశా రు. గోదావరిఖని వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భూమేశ్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల గోవర్ధన్‌రెడ్డి, సీని యర్ లీడర్లు మల్లికార్జున్, మల్లేశ్‌యాదవ్, నర్సింగ్, విజయ్, మధు, రఫీక్, హకీమ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి

సుల్తానాబాద్: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు మెదక్‌లో నిర్వహించే సీఎం కప్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్, జూడో పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించనున్న పోటీల్లో సంతోష్, ఫయాజ్, సం జయ్, దేవనాష్, సిద్దేశ్వర్ పాల్గొంటారని పేర్కొ న్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థు లను కరస్పాండెంట్ అభినందించారు.

కార్మికులందరికీ రూ.12వేలు ఇవ్వండి

మంథని: ఉపాధిహామీ పథకం ద్వారా వందరోజులు పూర్తి చేసిన కూలీలకే కాకుండా వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కార్మికులు 40 లక్షలు ఉంటే కేవ లం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తామనడం నిరుపేద లను పథకానికి దూరం చేయడమేనని అన్నారు. గ్రామసభల ద్వారా లబ్ధిదారు లను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్, దళిత ఐక్యవేదిక నాయకుడు బూడిద తిరుపతి, విద్యార్థి సంఘం జేఏసీ నాయ కుడు బెజ్జంకి దిగంబర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్పుల సురేశ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకుల సురేశ్ ఉన్నారు.